

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గద్దమీది బాలరాజు | ఆదివారం 22-12-2024 | సంపుటి - 21 | సంచిక -245 | రూ : 4 | పేజీలు: 8


# నేరం చేసిందెవరు?

## అల్లు అర్జున్ పై ముఖ్యమంత్రి అక్కసు

పక్కా ప్లాన్ ప్రకారం వ్యక్తిత్వ హననం

శనివారం జరగాల్సింది రైతు భరోసా మీద చర్చ?

అసలు అల్లు అర్జున్ కేసు మీద సుదీర్ఘ ప్రసంగం ఎందుకు?

అక్బరుద్దీన్ ప్రశ్నించడం.. ముఖ్యమంత్రి సమాధానం

అంతా ప్లాన్ ప్రకారమేనా?


రైతు భరోసా మీద మాట్లాడాల్సిన అక్బర్ చర్చను

ఎందుకు దారి మళ్లించినట్లు?

ముఖ్యమంత్రి సుదీర్ఘంగా ఎందుకు ప్రసంగించినట్లు?

తెలంగాణ బ్యూరో: అల్లు అర్జున్ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసి, కోపం ఇంకా చల్లారినట్టు లేదు. శనివారం కూడా ఆయన అసెంబ్లీ వేదికగా అల్లు అర్జున్ మీద తీవ్ర ఆక్రోశం ప్రదర్శించారు. సక్సెస్ మీట్ లో అల్లు అర్జున్ .. ముఖ్యమంత్రి పేరు మర్చిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందా? అన్న డౌట్స్ బలపడుతున్నాయి. శనివారం అసెంబ్లీలో రైతు భరోసా మీద చర్చ జరిగింది.

మిగతా 2వ పేజీలో



## అల్లు అర్జున్ సైలెంట్ గా వచ్చి వెళ్తే సరిపోయేది కదా..!

రోడ్ షో చేయడం.. చేతులు ఊపడం అవసరమా?

ఆయన నిర్వాకం వల్ల నిండుప్రాణం బలైంది

- సినీ హీరోను అరెస్ట్ చేస్తే నన్ను తిడతారా?
- బాధిత బాలుడిని ఒక్క హీరో అయినా పరామర్శించారా?
- అల్లు అర్జున్ ఇంటికి మాత్రం క్యూ కడతారా?
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం
- రైతు భరోసా అంశం పక్కకుపెట్టి అల్లు అర్జున్ పై తిట్ల దండకం

02

రాళ్లు, రప్పలు ఉన్న భూమికి

## రైతుబంధు ఇద్దామా?

- ప్రతిపక్షాలను ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి
- రైతు భరోసా అమలుపై అనుమానాలు అక్కర్లేదు
- రోడ్డు విస్తరణలో పోయిన భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు
- బీఆర్ఎస్ నాయకులు, బంధువులు కోట్లు కొల్లగొట్టారు

07

రేవంత్ నీ తమ్ముడిని ఎందుకు

## అరెస్ట్ చేయలే

చట్టం నీకు చుట్టమా?

అప్పులపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

దబాయింపులతో జులుం చేయాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారు

మాజీ మంత్రి హరీశ్ రావు

02




## బెనిఫిట్ షోలు బంద్

- సినిమా టికెట్ల ధరలు పెంచబోం
- తెలంగాణ హిస్టరీ, సామాజిక అంశాలపై సినిమాలు వస్తే ఆలోచిస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

02





రైతు భరోసాపై ఇప్పటివరకు నిర్ణయం

## తీసుకోలేదు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతు బంధులో కోత విధిస్తామని మేం చెప్పలేదు
- బీఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు

07

నా వ్యక్తిత్వాన్ని

## దిగజార్చే కుట్ర

సంధ్య థియేటర్ దగ్గర జరిగింది ప్రమాదం మాత్రమే

ఈ ఘటనలో ఎవరి తప్పూ లేదు

నా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- నేను రోడ్ షో చేయలేదు..
- ఆ రోజు నేను కారు దిగితినే జనం కదిలే పరిస్థితి
- అందుకే అభివాదం చేశాను
- రేవతి చనిపోయినట్టు తర్వాత తెలిసింది
- న్యాయపరమైన చిక్కులు వస్తాయనే ఆ కుటుంబాన్ని కలవలేదు
- తెలుగువారు గర్వ పడేలా సినిమా చేశాను
- మనల్ని మనమే కిందకు లాక్కొంటే ఎలా?



తెలంగాణ బ్యూరో:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ఆరోపణలకు అల్లు అర్జున్ సమాధానాలు చెప్పారు. ఎక్కడా ముఖ్యమంత్రి పేరు, అక్బరుద్దీన్ పేరు ప్రస్తావించకుండానే తన మీద వచ్చిన విమర్శలకు గట్టిగా కౌంటర్లు ఇచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. తాను తెలుగు సినిమా ఖ్యాతి పెంచాలని భావిస్తుంటే తనను కాళ్లు పట్టి గుంజుతారా? అంటూ ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న జరిగిన

మిగతా 2వ పేజీలో



తెలంగాణ శాసనసభ

## నిరవధిక వాయిదా

02

## రైతుబంధుకు ఉరేయాలని చూస్తున్నరు

- రాష్ట్రంలో ఒక్క ఊరిలోనైనా వందశాతం రుణమాఫీ అయిందా?
- రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా: బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



- రైతు బంధు ఎందుకు ఎగ్గొట్టారో చెప్పండి
- కౌలు రైతుకు, భూ యజమానికి రైతు బంధు ఎప్పుడిస్తారు
- 24 గంటల విద్యుత్ పై మంత్రి కోమటిరెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం
- 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా : కేటీఆర్ చాలెంజ్
- ఎన్నికలప్పుడు అందరికీ రైతు బంధు అని చెప్పి కోతలు పెడుతున్న
- సభను మరో పది రోజులు పొడిగించాలి
- మిషన్ భగీరథపై, ఎలక్ట్రిసిటీ పై చర్చకు సిద్ధం

07

# ఘనంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ.కోటిరెడ్డి జన్మదిన వేడుకలు




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ.కోటిరెడ్డి 68వ జన్మదిన వేడుకలు శనివారం సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని అపురూపకాలనీలో గల టీవీఆర్ మోడల్ స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్కు సంబంధించిన ఎనిమిది పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం ఘన స్వాగతం పలికి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది ఎంతో మంది ఉపాధ్యాయులకు మార్గదర్శకులై దశ నిర్దేశకులయ్యారన్నారు. 65 మంది విద్యార్థులతో ఒక పాఠశాల స్థాపించి నేడు 8 పాఠశాలలను స్థాపించి సుమారు 7 000 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులకు విద్యానిలయాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తప్పని సరిగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

* **ప్రముఖ పారిశ్రామికవేత్త పి.స్వామి గౌడ్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు తప్పని సరిగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త పి.స్వామి గౌడ్ అన్నారు. తెలంగాణ ఆహార వారోత్సవాల్లో భాగంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ లో గల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై చిన్నారులు తయారు చేసిన ఆహర పదార్థాలను తిలకించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం రోజు తీసుకునే ఆహారంలో పోషక విలువలు కలిగి ఉంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ,స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్ల లక్ష్మీనాథ్,ఉపాధ్యాయులు సునీత, భారతి,విజయ,స్థానికలు నాయకులు తిమ్మయ్య,దత్తు,సందీప్,గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో కార్మికుడికి విద్యుత్ షాక్




జిన్నారం(గుమ్మడిదల),ప్రజాస్ఫూర్తి 21: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని గ్రానివెల్స్ పరిశ్రమ లో విద్యుత్ షాక్ తో కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన బచ్చు షేక్(36) అనే కార్మికుడు విధులను నిర్వహిస్తుండగా మధ్యాహ్నం సమయంలో ప్రమాదం జరిగింది. పరిశ్రమ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా సూరారం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం కార్మికుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.గ్రానివల్స్ పరిశ్రమలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడ కడుతున్నారో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి

* **కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : వివేకానంద నగర్ డివిజన్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, వెంకటేశ్వర్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించడం కోసం సిఓ పాప గౌడ్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందించే విధంగా చేయాలన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలన అని దరఖాస్తుల స్వీకరించడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీలు 420 అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా పథకాల కింద అప్లై చేసుకోమని దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. ఏదైతే ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ప్రజాపాలన అప్లికేషన్స్ దారులు అక్కడికి 50మంది వస్తే దాదాపు 30 మంది వరకి ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఆన్లైన్ లో ఎంట్రీ లేదని చెప్తా ఉన్నారు ఇవి 20 మందిలో కూడా వాళ్ళు ఐదు స్కీం లకి అప్లై చేసుకుంటే ఏదో ఒక స్కీం రెండు స్కీములు మాత్రమే ఆన్లైన్లో ఎంటర్ అయ్యి ఉన్నాయన్నారు. డివిజన్లో అప్లై చేసిన వారిలో 40% కూడా ఎంట్రీ కాలేవన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి అసలు ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కడుతున్నారు ఎన్ని కడుతున్నారు అన్న క్లారిటీ ప్రజలకు తెలియజేయాల్సి నా బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికే అప్లై చేసిన ఫామ్ లో ఎంట్రీలు చేయక ప్రజలు వార్డ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ , మీరు పెట్టిన జ్యోతిరావు పూలే ప్రజా భవన్ కి వెళ్లినా కూడా ఎవరు స్పందించడం లేదని చెప్పి ప్రజలు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని మంత్రులు గాని స్పందించి మరి ఎవరైతే ఆన్లైన్ ఎంట్రీ కాలేదని అప్పుడు ఎవరైతే లేనివారు ఉన్నారో వారందరికీ కూడా అవకాశం ఇచ్చి ఈ పథకాలు వాళ్ళందరకి కూడా అందించే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నివాసం డిప్యూటీ ముఖ్యమంత్రి నివసిస్తున్నటువంటి ప్రజా దర్బార్ కి వెళ్లి ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాజశేఖర్, రమేష్ రావు, బాబు, రవీందర్ రావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయులు దే

* **కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లద్దు అంటున్న నాయకులు.**



దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పళ్ళు పంచిన విధానాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు తల్లిదండ్రులు ఈ విషయం తెలియజేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు బోధించమని హాస్టల్ కు పంపిస్తే ఇదేనా మీరు చేసే నిర్వాహం అన్న వాదన ఎదురవుతుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు అజీమ్ మాట్లాడుతూ కేవలం ఉపాధ్యాయులే పిల్లలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ఫుడ్ పాయిజన్ వల్ల చిన్నారులు చనిపోయిన సంఘటనలు ఎదురైనా ఇటువంటి పనులకు ఎందుకు నోచుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు మంచి ఆహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా చూస్తామని అన్న విషయం మీకు తెలియదా వారంలో మాంస కృతులు లోపించకుండా నాలుగు సార్లు పోషక ఆహారం తప్పనిసరిగా పెడతామని అన్నారు ప్రధాన ఉపాధ్యాయులకు ఏమి పట్టనట్టు వారి ఇష్టారాజ్యంగా బయట వారికి అనుమతి ఇచ్చారు. ఇప్పటికే ప్రతిపక్షాలు మాపై ఎన్నో అబండాలు వేస్తున్న మేము క్రమశిక్షణతో పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మా ప్రయత్నం మేము చేస్తున్నాం. కొంతమంది రాజకీయ నాయకులు ఈ పాఠశాలకు వచ్చి ఎక్కడో మిగిలిపోయిన పళ్ళను మందలపల్లి గ్రామం ఏపీ ఆర్ ఎస్ పాఠశాల పంచడం ఇది ఎంత వరకే సమంజసం అన్నారు. ఇటువంటి పనులకు పూనుకోవడం ఇది ఏమాత్రం సభము కాదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారు. పిల్లలకు ఎటువంటి సౌకర్యం లేదు అన్న రీతిలో మాపై అబాండాలు మోపుతున్నారు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి మా పార్టీపై బురద చల్లాలని చూస్తున్నవారికి హెచ్చరిస్తున్నాం. స్వచ్ఛంద సంస్థల పేరు చెబుతూ వాటిని రాజకీయంగా వాడుకుంటున్నారు. పిల్లలకు ఎటువంటి ఆటంకం వాటిల్లిన వారిని కఠినంగా శిక్షించాలి కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సాటి మనుషలే మానవతా దృక్పథంతో సేవ చేయాలి

**: రాణా ప్రతాప్**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : సాటి మనుషులే మానవతా దృక్పథంతో సేవ చేయాలని సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాణా ప్రతాప్ అన్నారు. కెపిహెచ్ బీ కాలనీ వసంత నగర్ కాలనీలోని సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ స్వచ్ఛంద సంస్థ 11వ వార్షికోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షుడు రాణా ప్రతాప్ కుమారుడు సూరగన శరత్ జన్మదినం సందర్భంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్ లోని పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయం లోని అమ్మానాన్న అనాధాశ్రమంలో పేదలకు 600 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు శివాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేసి ఆలయ నిర్మాణ పనుల్లో భాగస్తులయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న మనిషికి సాయం చేసేందుకు దేవుడు స్వయంగా రాడని...మనతోనే అవసరంలో ఉన్నవారికి సాయం చేయిస్తాడన్నారు. అనాధాశ్రమంలో మతిస్థిమితం లేని పేదలకు, అనాధ వృద్ధులకు, తన కుమారుడు జన్మదిన సందర్భంగా సేవ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనాధాశ్రమం నిర్వాహకుడు గట్టు శంకర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# ధ్యానం చేయడంతో విద్యార్థులకు చదువు పై ఏకగ్రత కలుగుతుంది

* **పంచశీల పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ధ్యానం చేయడంతో విద్యార్థులకు చదువు పై ఏకగ్రత కలుగుతుందని పంచశీల పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ అన్నారు. శనివారం మూసా పేట లోని పంచశీల స్కూల్ లో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు యోగ, ధ్యానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొద్దిసేపైనా ధ్యానము చెయ్యాలన్నారు. ధ్యానము యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటన విజయవంతంలో అధికారుల పాత్ర అభినందనీయం

* **మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి ) : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం చేయడంలో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో అభినందనీయమని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది శనివారంతో ముగియడంతో ఆమె ఢిల్లీకి బయల్దేరిన అనంతరం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు తిరిగి వెళ్ళేంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకొంటూ ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించారన్నారు. రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో ఎంతో కృషి చేశారని తెలిపారు. పర్యటన విజయవంతంలో వారి భాగస్వామ్యం ఎంతగానో ఉందని అభినందించారు. అలాగే పోలీసు అధికారులు, సిబ్బంది , జిల్లా రెవెన్యూ శాఖ, సవాచార, రహదారులు, విద్యుత్తు, అటవీ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, సివిల్ సప్లయి, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయడం వల్లే రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసిందని ఈ విషయంలో పర్యటన ప్రారంభం నుంచి మొదలుకొని ముగిసేంత వరకు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది అందరికీ కలెక్టర్ గౌతం అభినందనలు తెలిపారు

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

* **జీడిమెట్ల సీఐ మల్లేష్**

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడుతాయని జీడిమెట్ల సీఐ మల్లేష్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో గల శ్రీ రామ లింగేశ్వర స్వామి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాలను జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంక్షేమ సంఘాలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ శ్యామ్, దేవస్థానం సభ్యులు సత్యనారాయణ, తిమ్మయ్య, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి నాథ్, ఎల్లయ్య,



సాయి కుమార్,బిక్షపతి, నర్సింహులు, కమల బాయి,శ్రీనివాస్, రాజు,శివ కుమార్,గణేష్, నవీన్, తిమ్మయ్య, పర్వతాలు,రాజి రెడ్డి,నీలగిరి, హనుమయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం

*** గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములు**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : విద్యతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములు అన్నారు. తెలంగాణ ఆహర వారోత్సవాలలో భాగంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ రంగారెడ్డినగర్, చెన్నరెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫూడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయనతో పాటు అభినవ కవి, ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షుడు వాకిటి రామిరెడ్డిలు హజరై విద్యార్థులు తయారు చేసిన ఆహర పదార్థాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పోషక ఆహరంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఆహర వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఆభహరంలో ఉండే పోషక విలువలను, విటమిన్ల గురించి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.వాకిటి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తీసుకునే ఆహరంలో పోషక విలువలు కలిగిన ఆహరం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.కల్పన, ఉపాధ్యాయులు కుమార స్వామి , మాధవి, సబిత, హరేరాం, సత్యవతి , స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి ): నిజాంపేట్ నివాస్ జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జర్నలిస్ట్ కాలనీ చర్ల ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో కాలనీ సభ్యుల అందరి ఆమోదం మేరకు. అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్,రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కాలనీ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు కొలిపాక వెంకట్, కోషాధికారిగా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఓర్సు లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడుగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,సలహాదారులుగా సీనియర్ జర్నలిస్ట్ లు గుంటూరు శేఖర్,దామెర జగదీష్ గుప్తా, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, సిరిగిరి శ్రీనివాస్, నర్సింహా తో పాటు నిజాంపేట్ గ్రామ వాసులు టేకుల సుధాకర్ రెడ్డి, జీతయ్య, పెంటయ్యలు ఉన్నారు. కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ గా సీనియర్ జర్నలిస్ట్ లు ముక్కర్ల లాలయ్య, నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులుగా దేవేందర్ గుప్తా, శ్రీనివాస్, రాముయాదవ్, మల్లిఖార్జున్, జాయింట్ సెక్రటరీలుగా మారుతి కుమార్, కేవీవీ సత్యనారాయణ, పీ. శ్రీనివాస్ రావు, హబీబ్, ఈసీ మెంబర్స్ గా గోవింద్ రావు, కే. లక్ష్మణ్, కే. రమేష్, మహేష్, లక్ష్మణ్, మణి, శ్వేతశ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నివాస్ జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ కు నూతనంగా భాద్యతలు చేపట్టిన కమిటీ సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయం

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏఓ రమాదేవి కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి:పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ను ప్రస్తావించడం ఎందుకని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ ను అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డిలు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జాతీయ అలహదారిపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం బ్లాక్, మండల అధ్యక్షులు ఊదరి నరసింహ, ఊదరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం పనిపాటిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దుయ్యబట్టారు. దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు గా విభజించి పాలిస్తున్నారని ఆరోపించారు. విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ పదవిలో ఉన్న అమీషా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోదీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, షాదీఖానా చైర్మన్ కరీం, మొగుదాల రమేష్ గౌడ్, ఊదరి వెంకటేష్ మహాజన్, చింతల సాయిలు, బక్క శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, కట్టెల లింగస్వామి, బొడిగె బాలకృష్ణ, పెద్దగోని రమేష్ గౌడ్, ఆవుల ఏసుదాసు, చెరుకు లింగస్వామి, వీరమళ్ళ సత్తయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి, మాదగోని శేఖర్ గౌడ్, ఎండి ఎజాజ్, దాసరి గణేష్, నెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలి

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం అన్నపు రెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను , కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు. తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు. సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు. అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ , డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యులు గోపాలరావుకు ఘన సన్మానం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: మాస్టర్ ఇ. కె వైద్యాలయంలో ప్రముఖ హోమియో వైద్యులు గోపాలరావు అందించిన సేవలు అనిర్వచనీయమని పలువురు పేర్కొన్నారు. కొత్తగూడెం లోనే మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సేవా సంస్థ నిర్వాహకులు అంబారుఖాన శ్రీధర గోపాలరావు, సంస్థ ప్రధాన కార్యాలయం విశాఖపట్నం వెళుతున్న సందర్భంగా శుక్రవారం రాత్రి ఆ సంస్థ సభ్యులు ఆత్మీయ సమ్మేలాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మాస్టర్ ఆదేశానుసారం ఉచిత వైద్య సేవలను వేలాది మందికి అందించారని కొనియాడారు. కరోనా సమయంలో కూడా భయపడకుండా వైద్యం చేయడమే కాకుండా, సభ్యుల ఇండ్లకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించారన్నారు. సంస్థ కోసం అనేక త్యాగాలు చేశారన్నారు. అనేక రకాల మొండి వ్యాధులను తగ్గించుకున్న వారు మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా సింగరేణి సంస్థలో ఉద్యోగం నెరపు పుకుంటూనే వైద్య సేవకు మాస్టర్ కల్పించిన అవకాశాన్ని, కుటుంబ సభ్యుల సహకారంతో సద్వినియోగం చేసుకున్నానన్నారు. మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సంస్థ అభ్యున్నతికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ పిలుపుమేరకు తాము విశాఖపట్నం వెళుతున్నట్టు చెప్తూ ఒకింత బావో ద్వేగానికి నికి లోనయ్యారు. అనంతరం గోపాలరావు పద్మిని దంపతులను శాలువాలతో సత్కరించి, పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారిలో ఆవుల శ్రీకాంత్, కమల, సుబ్బారావు, మొక్కల వెంకటయ్య, సుగుణారావు, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, కోటేశ్వరరావు, నాగమణి, పద్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వారి కుమారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, మిత్ర బృందం సభ్యులు లత, శిరీష, సునీత,రమాదేవి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు అనంతరం సభ్యులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# రామానుజన్‌ను ఆదర్శంగా.. ఉన్నత స్థాయికి ఎదగాలి

**- మండల విద్యాధికారి గురువారావు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని.. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటి విద్యా సంస్థలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితం, భౌతిక శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రములందు స్పర్ధ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకొని మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఇలాంటి పరీక్షలను నిర్వహించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను వెలికితీయడం వలన మునుముందు జరగబోవు పోటీపరీక్షల నందు ఉత్తీర్ణతలను సాధించి లక్ష్యాలను చేరుకోగలరనే ఉద్దేశంతో ట్రినిటీ విద్యాసంస్థలు రామానుజన్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌ను నిర్వహిస్తుందని డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు...



దమ్మపేట, (ప్రజా స్ఫూర్తి) ;జననేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో జగన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నలుమూలల నుంచి హాజరైన ఆయన అభిమానులు భారీ కేక్ ను కట్ చేసి ఆనందోత్సాహాలతో జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో జగన్ అభిమానులు మాట్లాడుతూ అధికార పక్షం లో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ఎనలేని కృషి చేస్తున్నారని,జగన్ కు ఎల్లవేళలా తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సంబరాలలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, బొల్లిన ఉదయ్,అడపా సాయి,చారుగుండ్ల ప్రదీప్,తెల్లమేకల సత్యనారాయణ, నందిగం శ్రీరామ్ చారి,తంగెళ్ళపల్లి సాయి కుమార్,మానం తేజ,చక్రాల పోలరాజ్,చక్రాల సాయి,చక్రాల శ్రీనివాస్ రావు, తట్టుకోళ్ళ నాగరాజు,బత్తుల సాయి,కొండా యుగంధర్, పండూరి కిరణ్ కుప్పాల నాగరాజు, ఎండీ ఫిరోజ్,ఆరేటి రాజు,తట్టుకోళ్ళ మధు,నంగెండ్ల ప్రసాద్ తధితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత

*** మండల విద్యాధికారి గురువా రావు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా శనివారం ట్రినిటీ విద్యాసంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాధికారి గురువారావు ధ్యానం యొక్క విశిష్టతలను వివరించారు. ధ్యానంతో మనసు, శారీరక భాగాలు ఉత్తేజతను పొంది దైనందిన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనగలుగుతారని అన్నారు. విద్యార్థుల యొక్క ఏకాగ్రత పెరుగుతుందన్నారు. సమయపాలనతో పరీక్షల నందు అత్యున్నత మూల్యాంకనంతో ముందడుగు వేయగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, విద్యా సంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానపరిచిన.. అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- డీవైఎఫ్ఐ




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: అంబేద్కర్ పైన పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్న శ్రీకాంత్, మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ లు డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట డివైఎఫ్ఐ నాయకులతో కలిసి శనివారం నిరసన తెలిపారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసిన వంటి స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద, అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని విమర్శించారు. దీనిని ఉపసంహరించుకోకపోతే దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పదేళ్ళుగా అంబేద్కర్ ప్రచురణాలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది అంబేద్కర్ మీద వాళ్లకున్న అక్కసుకి నిదర్శనమన్నారు. అమిత్ షా చేసిన వాక్యాలను పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు చీరిక సంజీవ రెడ్డి, రోడ్డ యాదయ్య, నేరడి మహేష్, సిద్ధగొని శ్రీకాంత్, డివైఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి సుక్క శ్రీకాంత్, అధ్యక్షుడు రొడ్డ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బోయ సాయికిరణ్, బర్రె శశిధర్, బోయ నగేష్, సుక్క రాహుల్, నారగోని దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుడు కుటుంబానికి రూ.5 లక్షల భీమా చెక్కు అందజేత




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో 300 పైగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు.జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురంకు చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు గంగాపురం మౌనికకు రూ.5లక్షల విలువైన బీమా చెక్కు అందించేలా కృషి చేశారు. జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ శనివారం హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో భీమా చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, రాధ రాజలింగం, కావ్య, నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి, పర్నె శివారెడ్డి, తోర్పునూరి లింగస్వామి గౌడ్, మెగావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో అన్నింట ముడిపడున్న గణితం

- ముస్తాబాద్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: నిత్య జీవితంలో అన్నింట గణిత శాస్త్రం మనతో ముడిపడుందని ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ బాలిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జోత్స్న, జ్యోతిరాణి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు గణిత శాస్త్ర ఫార్ములా టెస్ట్, క్విజ్ పోటీలు, గణితం సంబంధించి వివిధ రకాల స్కిట్స్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులందరూ రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో కూర్చుకొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్, లక్ష్మణ్, వీరాస్వామి, ఎల్లారెడ్డి, శంకరయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించిన వేళ

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి ప్రాథమిక చికిత్స



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఫుట్ పాత్ పై దుర్భర జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి కాళ్ళకు ఇన్ఫెక్షన్ వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రాంబాబు అనే అభాగ్యునికి కొత్తగూడానికి చెందిన కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ కిరణ్ కుమార్ గండికోట ప్రాథమిక వైద్య చికిత్స అందేలా చూడడమే కాకుండా నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యునికి నిర్భాగ్యుని పరిస్థితి వివరించి ప్రాథమిక చికిత్స అందేలా చూడడమే కాకుండా నెలకు సరిపడా ఖరీదైన మందులను ఉచితంగా అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు.ఉచితంగా ప్రాథమిక వైద్య చికిత్స అందించిన శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ వైద్యునికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి దీన స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి , మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కిరణ్ కుమార్ గండికోట కోరారు.



## మత ప్రచారాలు చేస్తున్న నవజ్యోతి పాఠశాల

- పాఠశాల ముందు ఎబివిపి, హిందూ సంఘాల ఆందోళన

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ మండల కేంద్రంలోని నవజ్యోతి పాఠశాలలో క్రిస్మస్ పండగ వేడుకల పేర మత ప్రచారం చేస్తున్నారని, పాఠశాలలో పాస్టర్‌లతో బైబిల్ బోధనలు చేశారని ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ ఆరోపించారు. శనివారం పాఠశాల ముందు ఎబివిపి, హిందూ సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం అక్కడికి చేరుకున్న ఎంఇఓ రాజిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మత ప్రచారాలు చేస్తున్నారని, అంతేగాకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా హాస్టల్ నడిపిస్తున్నారని, పాఠశాల బిల్డింగ్‌కు ఎలాంటి పర్మిషన్ లేకుండా, ఫైర్ సర్టిఫికెట్ లేకుండా, భవనం పూర్తి కాకుండా నడిపిస్తున్నారని అన్నారు. పాఠశాల లోపల యాజమాన్యం నివాసంగా ఉంటున్నారని, పాఠశాల పక్కకు కెనాల్ ఉండడం వల్ల బస్సు ప్రమాదం జరిగే అవకాశాలున్నాయని అన్నారు. గతం లో కూడా జిల్లాలో ఇలాంటి ఘటనలు జరిగాయని, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎబివిపి జిల్లా కన్వీనర్ లోపేల్లి రాజు రావు, బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్, హిందూ సంఘల నాయకులు మద్దికుంట రమేష్, బొల్గం ఫణి, కిషోర్, బండారి రాజేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణంతో విద్యార్థినీలకు తీరిన ఇక్కట్లు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్ :ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణంతో విద్యార్థినీల ఇక్కట్లు తీరాయి. టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కలెక్టర్ గ్రామ పంచాయతీ ఫండ్స్ ద్వారా నిధులు విడుదల చేయగా, రెండు టాయిలెట్ రూమ్‌లను కాంట్రాక్టర్ నారాయణ రావు నిర్మించారు. ఈ మేరకు శనివారం పోతుగల్ ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు, ఎపిసి చైర్మన్ ముచ్చర్ల భార్గవి, వరి జ్యోతి సమక్షంలో శనివారం మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిర్మాణంకు ప్రోత్సహించిన తాజా మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావుకు, పాలకవర్గానికి, గత ప్రజా ప్రతినిధులందరికీ పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించగా, మోటివేటర్, సిఎ జెట్టి మల్లేశం మాట్లాడారు. అనంతరం జెట్టి మల్లేశం పాఠశాలకు 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. తదనంతరం గణిత దినోత్సవం సందర్భంగా గణిత మేళా, క్విజ్ నిర్వహించారు.



## ఏమోర్ హాస్పిటల్ ను సందర్శించిన హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఏ.డబ్ల్యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు అన్నారు. శనివారం హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఏ.డబ్ల్యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హెచ్ ఏ.ఎల్, హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ నాయకులు కూకట్ పల్లి వై జంక్షన్ వద్దనున్న ఏమోర్ స్పిటల్ ను సందర్శించి ఎండీ కిషోర్ రెడ్డి ని , మెడికల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హెచ్.ఏ.ల్ నుండి వచ్చే ఎంప్లాయిస్ , అధికారుల డిపెండెంట్స్ పేషెంట్స్ కు అన్ని రకాల మెరుగైన సేవలు అందించాలని వారికి తెలిపాము. వారు స్పందిస్తూ పేషెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట సెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో మూడు కీలక బిల్లులకు ఆమోదం



తెలంగాణ శాసనమండలిలో నేడు మూడు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. తెలంగాణ మున్సిపాలిటీ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ పంచాయితీరాజ్ బిల్లులకు శనివారం మండలి ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలోని 80 గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీలుగా మారుస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మున్సిపాలిటీ సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అలాగే ఈసీ ట్రిబ్యునల్ సవరణ మేరకు పంచాయితీ రాజ్ చట్టం షెడ్యూల్ 8 లోని 140 పంచాయితీల సవరణకు వీలు పడేలా పంచాయితీరాజ్ బిల్లును ప్రభుత్వం తీసుకు వచ్చింది. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేందుకు ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలను నగరపాలక సంస్థలో విలీనం చేసేందుకు జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు కూడా నేడు ఆమోదం లభించింది.

## పుష్ప 2 ప్రీమియర్స్ సందర్భంగా తొక్కిసలాట

- సంధ్య థియేటర్ వద్ద ఘటన
- రేవతి అనే మహిళ మృతి
- ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్ర గాయాలు



సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 ఏళ్ల బాలుడు శ్రీతేజ్ హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కాగా, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించింది. శ్రీతేజ్ కు వెంటిలేటర్ తొలగించామని, వెంటిలేటర్ లేకుండానే శ్రీతేజ్ శ్వాస తీసుకోగలుగుతున్నాడని వివరించింది. శ్రీతేజ్ కు అప్పుడప్పుడు జ్వరం వస్తోందని, అయితే నిన్నటి కంటే ఇవాళ శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగైందని కిమ్స్ ఆసుపత్రి పేర్కొంది. డిసెంబరు 4వ తేదీ రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ లో పుష్ప 2 ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ షోకి హీరో అల్లు అర్జున్ కూడా విచ్చేశారు. ఈ క్రమంలో, భారీ తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్ర గాయాలయ్యాయి. బాలుడికి బ్రెయిన్ డ్యామేజి జరిగినట్టు సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల వెల్లడించారు.

## 'హైడ్రా' కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ మహానగరంలో కూల్చివేతలపై 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాగ్రహంతో కూల్చివేతల విషయంలో హైడ్రా వెనక్కి తగ్గిందని వస్తున్న వార్తలపై ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై 'హైడ్రా' ఎలాంటి యూటర్న్ తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాలసీ ప్రకారమే తమ సంస్థ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. 2024 జులైకి ముందు అనుమతులు ఉన్న ఇళ్లను కూల్చబోమని మరోసారి ఆయన ధ్రువీకరించారు. ఒకవేళ ప్రభుత్వం అన్ని ఇళ్లను కూల్చదలుచుకుంటే లక్షలాది ఇళ్లను తాము కూల్చాల్సి ఉంటుందన్నారు. ఇక ఏ విషయంలోనైనా అనుభవాల నుంచి ఎవరైనా నేర్చుకోవాల్సిందేనని రంగనాథ్ పేర్కొన్నారు. అందుకే 'హైడ్రా' ఏర్పాటైన తర్వాత అనుభవాలతో కొన్ని విధానాలను మార్చుకున్నామని ఆయన చెప్పుకొచ్చారు.

